31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 | పేజీలు : 8

## మేదరి కులవృత్తికి ప్రభుత్వం తోడ్పాటు అందించాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 18 :** తెలంగాణ రాష్ట్రంలో మేదరి కులవృత్తిపై ఆధార పడి జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలని కోరుతూ గురువారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని మేదరి, కులస్తులకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం రోజురోజుకు తగ్గుతుండటంతో మేదరి కులవృత్తిపై ఆధారపడిన మేదరి కులస్తులకు నెదురు దొరకక ఇబ్బందులు పడుతున్నారని, గత ప్రభుత్వం హరితహారంలో భాగంగా నెమరు బొంగు మొక్కల నాటడానికి చర్యలు చేపట్టలేదన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులకు ఇరువైపుల వెదురు బొంగు మొక్కలు నాటే విధంగా అటవీశాఖతో పాటు జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా వెదురు బొంగు మొక్కలు నాటితే పర్యావరణ పరిరక్షణతో పాటు వృత్తిపరంగా వెదురుబొంగుపై ఆధారపడే మేదరి కులస్తులకు తోడ్పాటు అందించినట్లు అవుతుందని, ఈవిషయమై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అడవుల పెంపకంతో పాటు సోషల్ ఫారెస్ట్ కార్యక్రమం చేపట్టి వెదురు బొంగు నాటడానికి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని లేఖలో కోరారు.

### ఇబ్రహింపట్నం మండలంలో

# కలెక్టర్ విస్తృత పర్యటన





- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి
- విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించాలి, పోషక ఆహారం అందించాలి : కలెక్టర్ బి. సత్యప్రసాద్

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ గురువారం పర్యటించారు. మండలం యామాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, అంగన్వాడీ కేంద్రం, ప్రైమరీ స్కూల్ వంటగది నిర్మాణం పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరైన ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు గ్రౌండింగ్ చేసి పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సుచించారు. నిరుపేదలకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రుణాలు అందజేసే విధంగా చూడాలన్నారు. ఇండ్ల నిర్మాణాలకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. పనులు సకాలంలో పూర్తిచేసి బిల్లులు త్వరగా పొందాలని లబ్ధిదారులకు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు

-2లో

### మానవళికి ప్రథమ శత్రువు

# ప్లాస్టిక్ భూతం




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 18:** మానవళికి ప్రథమ శత్రువు ప్లాస్టిక్ భూతనుని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. గురువారం ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలను జగిత్యాల జిల్లా మేదరి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించగా ఎమ్మెల్యే డా.సంజయ్ హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచీకరణ వేగంగా విస్తరిస్తున్న తరుణంలో ప్లాస్టిక్ వినియోగం వేగంగా పెరుగుతుందని, మేదరి వృత్తిపై ఆధారపడిన కుటుంబాలు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని, నాగరిక ప్రపంచంలో అడవులు వేగంగా అంతరించిపోతున్నాయని, చేతి వృత్తిని నమ్ముకున్న మేదరులకు వెదురు దొరకక చేతివృత్తులపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని, మేదరి కులస్తుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. జిల్లా అధ్యక్షుడు ఇందూరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి షేర్ల రాజేశం, గౌరవ అధ్యక్షుడు చింత రమేష్, పాల్గొన్నారు.

### యువత టెక్నికల్ కోర్సుల్లో

# ప్రావీణ్యం సాధించాలి

#### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 18:** యువత టెక్నికల్ కోర్సుల్లో ప్రావీణ్యం సాధిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు గురువారం సర్టిఫికేట్ల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హజరై, విద్యార్థులకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల కరీంనగర్ రహదారి నుంచి, కేవలం 850 మీటర్ల దూరంలో టిఆర్నగర్ వద్ద రూ.5 కోట్లతో ఐటిఐ నూతన భవనాన్ని ఏర్పాటు చేశామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత ఉద్యోగ భద్రత ఉండే టెక్నికల్ కోర్సుల్లో ఎప్పటికప్పుడు ఆధునిక టెక్నాలజిని నేర్చుకుని నిలదొక్కుకోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచం అంతట టెక్నికల్ ఉన్న వర్కర్స్ కొరత ఉందన్నారు. యువత అంతా ఒకే మూస పద్ధతిలో ఉండే ఉద్యోగాలే కాకుండా టెక్నికల్ రంగాల్లో ఉండే వారికి ఎల్లప్పుడు డిమాండ్ ఉంటుందని, అలాంటి టెక్నాలజీ ని నేర్చుకుని ముందుకు వెళ్లితే భవిష్యత్తు ఉంటుందన్నారు. బయటి దేశాలకు పోయి లెటర్ పని చేసే కంటే స్వంత ఊళ్లో టెక్నికల్

-2లో

### ప్రభుత్వ పాఠశాలల్లో

# విభిన్న పద్ధతుల్లో విద్యా బోధన

#### కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 18 :** మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో విభిన్న పద్ధతులను అనుసరించి విద్యాబోధన చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారీగా తయారుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ జిల్లాస్థాయి మేళాను కలెక్టర్ సందర్శించారు. పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయులు వివిధ సబ్జెక్టుల వారీగా తయారుచేసిన టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ ఎంపిక మండల స్థాయిలో పూర్తయింది. మండలానికి పది పాఠశాలలను జిల్లా స్థాయికి ఎంపిక చేసి గురువారం మేళా ఏర్పాటు చేశారు. ఈ మేళాలో ఎంపికైన పాఠశాలల మెటీరియల్ రాష్ట్రస్థాయిలో జరిగే మేళాలో ప్రదర్శించనున్నారు. జిల్లాస్థాయి మేళాకు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విభిన్నంగా ఆలోచించే ఉపాధ్యాయులు ఉత్తమ టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ స్వతహాగా తయారు చేస్తున్నారని అన్నారు. తక్కువ ఖరీదుతో విద్యార్థులకు ఎక్కువ జ్ఞానం పెంపొందించే ఈ మెటీరియల్ ఎంతగానో ఆకట్టుకుంటున్నదని తెలిపారు. ఈ టిఎల్ఎం ద్వారా

-2లో

## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 18 :** బిజెపి రాష్ట్రశాఖ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ఆదేశాల మేరకు గురు వారం స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ ధర్మపురి మండల అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి ఆధ్వర్యంలో ధర్మపురి మండలం లోని రామయ్యపల్లె గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల వెళ్లే దారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఓగేటి అంజన్న, మండలం ప్రధాన కార్యదర్శి కమెరా ప్రభాకర్,మండల కార్యదర్శి ఉయ్యాల వెంకటేష్, బూత్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి,వేముల రమేష్, పులి రాజేష్ ,కార్యకర్తలు గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 18 :** ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదినోత్సవం సందర్భంగా తన నివాసంలో ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం స్వయంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆయనకు శాల్వాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఆది శ్రీనివాస్ నిండు నూరేళ్లు మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏజిపి పసుల కృష్ణ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిళ్ళ లింగం గౌడ్,బండారి బాల్ రెడ్డి, నంది కిషన్,ఎడ్ల రాజ్ కుమార్,ఉప్పుల రవి, నారాయణరెడ్డి, కదిరే శ్రీనివాస్ గౌడ్ మధు యాదవ్,రాజన్నపేట మాజీ సర్పంచ్ ముక్క శంకర్ పాల్గొని శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో...

**మొదటి పేజీ తరువాయి...**విద్యార్థులు నేర్చుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో టి.ఎల్.ఎమ్ ద్వారా బోధిస్తున్న విధానం తల్లిదండ్రులందరికీ తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ మేళాలో ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారీగా ప్రదర్శించిన సుమారు 200 నమూనాలను వీడియో రూపంలో వివరించాలని సూచించారు. విద్యా శాఖ నిర్వహిస్తున్న కరీంనగర్ విద్యా వాహిని యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజలకు, తల్లిదండ్రులకు మెటీరియల్ చూపించాలని అన్నారు. చక్కటి టిఎల్ఎం ప్రదర్శించిన ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువత టెక్నికల్ కోర్సుల్లో...

**మొదటి పేజీ తరువాయి...**విద్యను నేర్చుకుని పని చేసుకుంటే మంచి ఉపాధి లభిస్తుందన్నారు. యువత ఆసక్తిని బట్టి నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని, కాలానికి అనుగుణంగా అప్ గ్రేడ్ అయితేనే పోటీ ప్రపంచంలో కట్టుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, నాయకులు, పాల్గొన్నారు.

## కెసిఆర్ వలనే తెలంగాణ రాలేదు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 18 :** కెసిఆర్ తో తెలంగాణ రాష్ట్రం రాలేదని, అలాగే తెలంగాణ ఉద్యమాన్ని సైతం కేసీఆర్ ప్రారంభించలేదని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు.గురువారం ప్రజామిత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

# ఇబ్రహింపట్నం మండలంలో...

**మొదటి పేజీ తరువాయి...**ఇసుక ఉచితంగా అందిస్తుందని,రవాణా ఖర్చులు కూలీల ఖర్చులు లబ్ధిదారులే భరించాలన్నారు.

**అంగన్వాడీ కేంద్రం పరిశీలించిన: జిల్లా కలెక్టర్**

యామపుర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలోని వంటగదిని పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న ఆహార పదార్థాలపై నాణ్యత పై ఆరాతీశారు.అంగన్వాడి కేంద్రంలోని ప్రతి విభాగాన్ని కోడిగుడ్లను సమూలంగా పరిశీలించారు.సిబ్బందితో మాట్లాడి చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు అందిస్తున్న పోషకాహారం సదుపాయాలను తెలుసుకున్నారు. అంగన్వానికి కేంద్రాల్లోని చిన్నారులకు, గర్భిణీలకు,బాలింతలకు నాణ్యమైన ఆహా రం అందించాలని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 16 వరకు పోషణ మాసం కార్యక్రమం అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించాలని తెలిపారు. ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా పోషణ మాసం కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని విజయవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు.పోషణ మాసంలో గర్భిణీలు, బాలింతలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఆరోగ్యాకరమైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి,పౌష్టికాహారం పై అవగాహనా కల్పించాలని తెలియజేశారు.

**ప్రైమరీ స్కూల్ వంటగది నిర్మాణం పనులు పరిశీలన**

గ్రామంలోని ప్రైమరీ స్కూల్ వంటగది నిర్మాణపనులను పరిశీలించారు.నాణ్యత లోపించకుండా సకాలంలో పనులు పూర్తిచేయాలనీ జిల్లా కలెక్టర్ కాంట్రాక్టర్ ను సూచించారు.

**గ్రామ పంచాయతిల భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి**

మండలం లోని ఇబ్రహీంపట్నం, తిమ్మాపూర్ తాండలో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనల నిర్మాణల పనులను పరిశీలించారు.గుత్తేదారుతో మాట్లాడి పనులు త్వరగా పూర్తిచేసి బిల్లులు పొందాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, ఈ పి ఆర్ ఓ లక్ష్మణ్ రావు, హౌసింగ్ పిడి ప్రసాద్,తహశీల్దార్ వరప్రసాద్, ఎంపీడీఓ మహమ్మద్ సలిం సంబంధిత శాఖ లఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైగల భాష అందరూ నేర్చుకోవాలి

**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 18:** సైగల భాష అందరూ నేర్చుకోవాలని, ప్రపంచమంతా యూనివర్సల్ గా ఒకే సైన్ లాంగ్వేజ్ ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. అంతర్జాతీయ సైన్ లాంగ్వేజి వారోత్సవాలు ఈనెల 22 నుండి 28 వరకు నిర్వహించను న్నారు. విద్యానగర్లోని ప్రభుత్వ బధి రుల ఆశ్రమ పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ సైన్ లాంగ్వేజి దినోత్స వం గురువారం జరిగింది.ఈ కార్యక్ర మానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ భాషలు లేని కాలంలో సైగల ద్వారానే కమ్యూనికేషన్ ఉండేదని తెలిపారు. అందువల్ల సైన్ లాంగ్వేజిని చిన్నచూపు చూడొ ద్దని అన్నారు. ప్రపంచమంతా ఒకే సైన్ లాంగ్వేజి ఉండడం ద్వారా అంత ర్జాతీయంగా దివ్యాంగులకు ఎంతో మేలు జరుగుతుం దని సూచించారు.




దివ్యాంగుల భావాల ను అర్థం చేసు కొని వారితో మెరుగైన కమ్యూనికేషన్ ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలో అక్షయ్ ఆకృతి ఫౌండేషన్ ద్వారా అధికారు లకు, ఉత్సాహం ఉన్నవారికి సైన్ లాంగ్వేజి నేర్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ భాష నేర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల ఉపా ధ్యాయులు తమ సర్వీసులో ఒకసా రైనా అంధుల, బధిరుల పాఠశాలల్లో విధులు నిర్వహించాలని సూచిం చారు. ప్రభుత్వ బధిరుల పాఠశాలలో విద్యార్థులకు ఇదివరకే టైలరింగ్, రైటింగ్ వంటి స్కిల్స్ లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, డ్రాయింగ్, మొబైల్ రిపేరింగ్ వంటి రంగాల్లో కూడా వీరికి శిక్షణ ఇవ్వనున్నామని పేర్కొన్నారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.వెంకటేష్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి అనేక చట్టాలు ఉన్నాయని తెలిపారు. చట్టం ప్రకారం దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటివి అందజేయాలని తెలిపారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కచ్చితంగా అమలుపరచాలని అన్నారు. దివ్యాం గుల చట్టాలను వారికి వివరించేం దుకు ఉపాధ్యాయులు, అధికారులు ఈ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కరీంనగర్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఇండియన్ సైన్ లాంగ్వేజ్ నేర్చుకోవడంతోపాటు అధికారులకు నేర్పించడం మంచి విషయమని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి బాధ్యులు డాక్టర్ హిమాన్షు, ప్రియాంక, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జి సి డి ఓ కృపారాణి, తహసిల్దార్ నరేందర్, బధిరుల పాఠశాల ప్రిన్సిపాల్ కమల పాల్గొన్నారు.

# భారీ స్కాలర్ షిప్స్ తో అల్ఫోర్స్ అటెంప్ట్ 2025 (స్కాలర్ షిప్ పరీక్ష)

**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 18 :** విద్యార్థులకు చేయూతనివ్వడానికై ప్రతిభకు పట్టం కట్టడానికై అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ తేదీ నుండి 25 తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో రెండు సంవత్సరాల పాటు ఇవ్వబడే ఐఐటి /నీట్ శిక్షణలో రాయితీలను పొందడానికి స్కాలర్షిప్ టెస్టులను నిర్వహించడం జరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని విద్యా సంస్థల కేంద్ర కార్యాలయంలో గోడ ప్రతిని ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు గత 35 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి




చేయూతనిస్తున్నదని మరియు ఎంతోమంది విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దడమే కాకుండా భారత దేశంలోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో సైతం విద్యను పూర్తి చేసుకుని అత్యుత్తమ అవకాశాలతో స్థిరపడడం అల్ఫోర్స్ విద్యా విధానానికి గొప్ప నిదర్శనమని వారు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి పదోతరగతి అభ్యసిస్తున్న %జదీూజు% మరియు స్టేట్ విద్యార్థులకు ఈ స్కాలర్షిప్ పరీక్షను నిర్వహించడం జరుగుతుందని వారు. చెప్పారు.ఎంపీసీ ఎంపిక చేసుకునే వారికి మ్యాథ్స్ ఎ ఫిజిక్స్ ఎ కెమిస్ట్రీ మరియు బైపీసీ ఎంపిక చేసుకునే వారికి బయాలజీ ఎ ఫిజిక్స్ ఎ కెమిస్ట్రీ ల ఉండి ప్రశ్నలు అడగడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ పరీక్ష 120 మార్కులకు నిర్వహించడం జరుగుతుందని మరియు సరియైన జవాబుకు 4 మార్కులు మరియు తప్పుకు -1 ఉంటుందని వారు చెప్పారు. సుమారు ?54,44,444/- విలువగల స్కాలర్షిప్ ను ప్రతిభ చాటిన విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని వారు చెప్పారు. పైన తెలిపిన తేదీలలో ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు %ూ% 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ ఆసక్తి గల విద్యార్థులు తెలంగాణలోని పలు అల్ఫోర్స్ విద్యా సంస్థలను సందర్శించి పరీక్షకు హాజరు కావచ్చని వారు చెప్పారు.ఆసక్తిగలవారు 9133537444 /9160294441 /9246934456 /9246934441 నందు సంప్రదించగలరని చెప్పారు.ఈ కార్యక్రమంలో పలు పలు పాఠశాల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యుత్ బకాయిలు చెల్లించి సంస్థకు సహకరించాలి

**-మెట్‌పల్లి డివిజన్ విద్యుత్ అధికారి మధుసూదన్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (18) :** విద్యుత్ వినియోగ దారులు విద్యుత్ బకాయిల చెల్లించి సంస్థ కు సహకరించాలని జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ మెట్ పల్లి డివిజన్ అధికారి మధుసూదన్ అన్నారు.గురు వారం ఇబ్రహింపట్నం మండలంలోని యామపుర్,వేములకుర్తి గ్రామలలో వినియోగదారుల నుండి విద్యుత్ బిల్లుల బకాయిల వసూళ్ల కోసం విధ్యుత్ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించగా డిఈ ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఈసందర్భంగా డిఈ మాట్లాడుతు వినియోగదారులు విద్యుత్ వాడుకొని బిల్లులు వచ్చిన వెంటనే సంస్థకు సహకరించాలని సూచించారు. విద్యుత్ సిబ్బంది కీ పలుసుచనలు చేశారు.ఈకార్యక్రమంలో డివిజన్ జెఎఓ రాజేష్,ఎఇ సతిష్,లైన్ ఇన్స్ స్పెక్టర్ కుక్కట్ల గంగాధర్,నల్లల ప్రాంక్లిన్,లైన్ మెన్ గట్ల శ్రీధర్,కోలిపాక రాజు, తంగళ్ళ పెళ్ళిశ్యామ్,ఎఎల్ఎంలు ఎస్కిల మహేష్, చింతకింది రవి,పిట్టెల శ్రీధర్ ,తోపారపు రాము,కిషోర్, శ్రీకాంత్, శ్రీధర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేములకుర్తికి జూనియర్ లైన్మెన్ నియమించండి

**-విద్యుత్ శాఖ డిఈ మధుసూదన్‌కు రైతులు,నాయకుల వినతి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (18) :** విద్యుత్ సిబ్బంది కొరత తో గ్రామ పరిధిలో,సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో తీవ్రెక్కట్లు కలుగు తున్నాయని జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ రైతులు,నాయకులు మెట్ పల్లి డివిజనల్ విద్యుత్ శాఖ అధికారి మధుసూదన్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు.వేములకుర్తి గ్రామంలో విద్యుత్ సబ్ స్టెషన్ పరిధిలో బర్దిపూర్, మూలరాంపూర్,వేములకుర్తి గ్రామాలకు లైన్మెన్ కొలిపాకరాజు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తన కిందిస్థాయి సిబ్బంది లేక దాదాపు 5 సవత్సరాల కాలం అవుతోందని గ్రామాలలో ఇండస్ట్రియల్స్,రైతులు కోసం విద్యుత్ సేవలకోసం తీవ్ర ఇకట్లుపడుతున్నారని వేంటనే సిబ్బంది నియమాలను చెప్ప టాలని కోరుతూ డి ఈ వినతి పత్రం ద్వారా కోరారు. ఈకార్యక్రమంలో ఎఇ సతిష్, సహకార సంఘ చైర్మన్ అంకతి రాజన్న,రాధరపు దేవదాస్,మాలేపు శంకర్,బుర్రి లక్ష్మీనారయణ,గుడ రాజేంధర్,మాలేపు శ్రీనివాస్, కుమ్మరి పెళ్ళి మల్లెష్ ,కోటగిరి రమేష్ విధ్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాగ్రత్తలు పాటిస్తే విద్యుత్ ప్రమాదాలను అరికట్టవచ్చు

**-విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (18) :** విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటిస్తూ విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా క్షేత్రస్థాయిలో నియంత్రణ ఉపకరణాలు వాడాలని విద్యుత్ శాఖ మెట్ పల్లి డివిజన్ ఇంజనీర్ మధుసూధన్ అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్ గ్రామంలో గురువారం విద్యుత్ మరమ్మతులు జరుగుతుండగా డీఈ పరిశీలించారు. సిబ్బంది విధుల్లో ఉన్నప్పుడు గ్లౌజులు వాడాలని,ఆర్టిజన్, జేఎల్ఎమ్, ఎల్ఎమ్ లు ఫీజ్ ఆఫ్ కాల్ చేసేటప్పుడు హెల్మెట్ వాడాలని, అర్తింగ్ రాడ్‌తో పోల్‌పై విద్యుత్‌ను డిస్చార్జ్ చేసి పనులు చేస్తే విద్యుత్ ప్రమాదాలను అరికట్టవచ్చున్నారు.ఉప విద్యుత్ కేంద్రంలో ఆపరేటర్లు ఎల్‌సీ విషయం లో జాగ్రత్తలు పాటించాలని, ఎల్‌సీ నంబర్లు తీసుకొని ఫీడర్ పేర్లు సరిగ్గా తెలుసుకొని ఎల్‌సీలు తీసుకోవాలని సూచించారు. 11 కేవీ లూజ్ లైన్లు ఉన్న ప్రాంతాలను గుర్తించి తమ దృష్టికి తీసుకువచ్చి సరి చేసుకోవాలని, ప్రమాదాల బారిన పడకుండా చూడాలని కోరారు. ఇదివరకు పంపిణీ చేసిన సామగ్రిని సిబ్బంది వాడడం లేదని, ఉపకరణాలను వాడాలని డిఈ సూచించారు.ఈకార్యక్రమంలో లైన్మెన్ తంగళ్ళ పెళ్ళి శ్యామ్, ఆర్టిజన్ రాంబాబు, కాంట్రాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు, బ్యాగులు వితరణ చేసిన ఆర్మీ జవాన్

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 18 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె కు చెందిన ఆర్మీ జవాన్ జక్కుల సుభాష్ యాదవ్ స్వగ్రామం పై మమకారంతో తన తల్లి జక్కుల మల్లవ్వ జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం భోజనం చేయడానికి ప్లేట్లు, బ్యాగులు అందించి ఉదారత చాటు కున్నారు.గత కొన్నేళ్లుగా మూతపడిన కుమ్మరిపల్లి ప్రాథమిక పాఠశాల ఈ విద్యా సంవత్సరం పునః ప్రారంభం కావడంతో పలువురు విద్యార్థులు స్థానికంగా విద్యాభ్యాసం చేయడానికి అవకాశం ఏర్పడిం ది,ఈ విద్యార్థులకు తన వంతు చేయూతను అందించాలన్న సంకల్పంతో సుభాష్ ఈ సేవా కార్యక్ర మాన్ని చేపట్టినట్లు తెలిపారు.పాఠశాల లో చదువుతున్న 15మంది విద్యార్థులకు ప్లేట్లు,స్కూల్ బ్యాగులు, నోట్ బుక్కులు, పెన్నులు,పెన్సిల్లు,స్కేళ్ళు,రబ్బర్ చాక్ మార్ తదితర సామాగ్రిని అందించారు .మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ ,పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యా యులు చిప్పనందయ్య,విద్యార్థులకు కుటుంబ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు.ఈసందర్భంగా సుభాష్ తోపాటు ఆయన కుటుంబ సభ్యుల సేవ



ను అభినందించారు.దాతలు చేయూత నందిస్తే ప్రభుత్వ పాఠశాలలోవిద్యార్థుల కు మరింత మెరుగైన నాణ్యమై న విద్య లభిస్తుందని వారు పేర్కొన్నారు. కార్యక్ర మంలో సుభాష్ తండ్రి మల్లయ్య,మాజీ ఉపసర్పంచ్ ముచ్చర్ల తిరుపతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గంగ రాజవ్వ,ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వైద్య వెంకటేష్, స్థానికులు జక్కుల అంజయ్య, అల్లె సుభాష్,జక్కుల రాజు,కొప్పుల వెంక టేష్,మంగ,తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవ మండప ఏర్పాటుకు భూమిపూజ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (18) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవ మండప ఏర్పాటుకు గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో దుర్గాదేవి సేవాసమితి సభ్యులు విగ్రహ ఎర్పాటు కోసం భూమి పూజ చేశారు.22 న దేవి శరన్నవరాత్రి చాలు ప్రారంభం ఉన్నాయి.ఈ సందర్భంగా ఏర్పాట్లలో కమిటీ సభ్యులు నిమగ్నమయ్యారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కంఠం గోవర్ధన్, ఉపాధ్యక్షుడు కునింటి నరేందర్, వీడీసీ అధ్యక్షుడు చింతకుంట శంకర్, ఈకార్యక్రమంలో అలిశెట్టీ రాజరెడ్డి,గూడ రమేష్ రెడ్డి,బద్ది రాములు,రెబ్బటీ రాజేంధర్, కల్లెడ సత్యనారాయణ,పిట్టెల వంశీ, ఇబ్రహీంపట్నం పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,వాల్గోట్ నరేష్,తిరునగరి వేణు, మనోహర్ ,ధనంజయ్, అలిశెట్టి రాజారెడ్డి,గూడరాజారెడ్డి,బద్ది రాములు, మట్టెల రాము, అందేరవి, కల్లెడ సత్యనారాయణ దుర్గాదేవి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ డిఈ మధుసూదన్‌కు సన్మాణం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామం లో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మెట్ పల్లి డివిజన్ విధ్యుత్ శాఖ అదికారి మధుసూదన్ ఉ సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న ,గ్రామ రైతులతో కలిసి శాలువలతో సన్మాణించి మొదటిసారి గ్రామానికి రావడం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎఇ సతిష్ ,రాధరపు దేవదాస్, మాలేపు శంకర్, బుర్రి లక్ష్మీ నారయణ, గుడ రాజేంధర్, మాలేపు శ్రీనివాస్,కుమ్మరిపెళ్ళి మల్లెష్ ,కోటగిరి రమేష్ విధ్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేరళ హైస్కూల్లో స్వయం పాలన దినోత్సవం



**చురకలు విలేకరి, కోరుట్ల, సెప్టెంబర్ 18 :** కోరుట్ల పట్టణంలోని కేరళ హైస్కూల్లో గురువారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించాడు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ. బారీ మాట్లాడుతూ అంకితభావంతో పని చేసే ఉపాధ్యాయులతోనే సమాజం రూపుదిద్దుకుంటుందని, ఉపాధ్యాయ వృత్తి కళంకరహితమన్నారు. దేశాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, విద్యార్థులు ప్రతి రోజు ఉపాధ్యాయులు బోధించే సాకాలను శ్రద్ధగా విని లక్ష్యాలకు అనుగుణంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెలెస్ బారీ, చైర్మన్ ఎంసి.హాదీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఆర్ శిక్షణతో ప్రమాదాలను నియంత్రించవచ్చు

**చురకలు విలేకరి,రాయికల్, సెప్టెంబర్18 :** సిపిఆర్ శిక్షణతో సడెన్ కార్డియాక్ అరెస్ట్ వచ్చినప్పుడు సిపీఆర్ (కార్డియోపల్మోనరీ రిససిటేషన్) ప్రమాదాలను నియంత్రించవచ్చని అనస్తీషియా వైద్యులు మహేందర్ రెడ్డి అన్నారు.గురువారం రాయికల్ పట్టణం లోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనం లో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిరుద్యోగ యువతీ-యువకులకు హెూమ్ ఎయిడ్ హెల్త్ కోర్సులో భాగంగా ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్



మెడికల్ సైన్స్ ఆసుపత్రి అనస్తీషియా వైద్యులు మహేందర్ రెడ్డి సిపిఆర్ పై శిక్షణ తరగతులు నిర్వహించారు.ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి కల్పించే టైలరింగ్,ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, హెూమ్ ఎయిడ్ హెల్త్ కోర్సులు ఉచితంగా అందిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "సడెన్ కార్డియాక్ అరెస్ట్ వచ్చినప్పుడు సిపీఆర్ (కార్డియోపల్మోనరీ రిససిటేషన్) చాలా కీలకమని,అత్యవసర సమయాల్లో వైద్య సాయం అందేలోపే మన చుట్టూ ఉన్నవారు సిపీఆర్ చేయగలిగితే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ వంగ గీతారెడ్డి,ప్రతినిధులు నాగిరెడ్డి రఘుపతి,శ్యామల,జిఎంఆర్ ఫౌండేషన్ ప్రిన్సిపల్ మహేష్,శిక్షకులు ప్రమోద్, నాగేంధర్,చిరంజీవి,కృష్ణవేణి, యువత తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ బాల్స్‌తో...దోమల నివారణ...

**-వినియోగించని వస్తువులో నీటి నిల్వ ఉండరాదు**

**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 18 :** వర్షాకాలం దృష్ట్యా మురికి గుంతల్లో నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్న దృష్ట్యా ఆయిల్‌బాల్స్‌తో దోమలను నివారించవచ్చని స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ వొడ్నాల రజిత అన్నారు. గురువారం రాయికల్ యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో పట్టణంలోని మాదిగ కుంట,వీరాపూర్,క్లబ్ రోడ్డు లోని నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో



ఆయిల్‌బాల్స్ వదిలే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల మురుగు కాల్వలు, చెరువులు,కుంటల్లో నీరు చేరిందని మురుగునీరు ఉండడం వల్ల దోమలు వాటిని ఆవాసంగా మలుచుకోనున్నట్లు పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో, వినియోగించని వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాల న్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు .దోమల వల్ల వ్యాధులు ప్రబలే అవ కాశం ఉన్న దృష్ట్యా ప్రత్యేకంగా ఊక, ఇంజన్ ఆయిల్‌తో ఆయిల్‌బాల్‌లు తయారు చేసి నిల్వ ఉన్న నీటిలో వదిలి వేయడం వల్ల లార్వా దశలోనే వాటి నుంచి వెలువడే నూనె నీటి ఉపరి తలంపై ఒక పొరలా ఏర్పడి దోమ లార్వాలకు ఆక్సిజన్ అందకుండా చేస్తుందని అన్నారు.తద్వారా దోమలు పెరగడం ఆగిపోయి,డెంగ్యూ,మలేరి యా వంటి విష జ్వరాల వ్యాప్తిని నియంత్రించవచ్చు సూచించారు.ప్రజల ఆరోగ్యం కోసం దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ తయారు చేసి నీటి కుంటలో వదిలిన యువ చైతన్య యూత్ సభ్యులను వైద్యులు, అధికారులు,పట్టణ ప్రజలు అభినం దించారు.ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్‌సభ్యులు వాసం రవి కాంత్,పుర్రె శ్రీధర్,మచ్చ శేఖర్,వాసం రాజేందర్,మోసరపు సంతోష్, రాం చంద్రం,కొండవత్తిని శ్రీధర్,తుంపేట రాజేష్,రాంబాబు,నాయిని మహేష్, రమణ,చిలివేరి దేవరాజం,కడార్ల శ్రీనివాస్,సామల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఎస్.జి.ఎఫ్ అండర్ 19 క్రీడలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 18 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్ లో 69వ ఎస్‌జిఎఫ్ కరాటే,బాక్సింగ్, తైక్వాండో, థాంగ్ తా మార్షల్ ఆర్ట్స్ క్రీడలకు సంబంధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగినదని అండర్ 19 ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి మధు జాన్సన్ తెలిపారు. ఈ క్రీడా పోటీలను జగిత్యాల డిఐఈఓ నారాయణ,రిటైర్డ్ డిఐఈఓ మనోహర్ ముఖ్య అతిథులుగా వచ్చి ఈ క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ ఇటీవల కాలంలో తెలంగాణలోని నిఖత్ జరీన్, సిరాజ్ , దీప్తి వంటి వారికి నజరానా ఇస్తూ ప్రోత్సహించిందని గుర్తు చేశారు. మీరు కూడా వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ క్రీడా పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ లోని వివిధ జూనియర్ కళాశాలల నుండి దాదాపుగా 260 మంది క్రీడాకారులు వివిధ క్రీడా అంశాలలో పోటీపడి రాష్ట్ర స్థాయి కి ఎంపికయ్యారని అన్నారు.ఈ ఎంపిక పోటీలకు పీడీ లు , కోచ్ లు



బి.రాజశేఖర్ ,సరిత, మద్రిపెల్లి శ్రీనివాస్, పవన్ , రాజేందర్ , జి సంతోష్ , నవీన్ , రాజశేఖర్ , నరేష్ , గౌతమ్ , శ్రీకాంత్ ,వివిధ కళాశాలల క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో స్వచ్ఛతా హి సేవా ర్యాలీ

**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 18 :** ధర్మపురి పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం ధర్మపురి పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నుండి నంది, గాంధీ చౌక్ లమీదుగా ర్యాలీ నిర్వహిం చారు.విద్యార్థులచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,మామిళ్ల శ్రీనివాస్



రావు,మండల రెవెన్యూ అధికారి ఎరు కొండ శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ లకవత్ తిరుపతి,కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ,మహాత్మా జ్యోతి పూలే డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ రాధకిషన్, వెటర్నరీ డాక్టర్ దుంపల వేణుగోపాల్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రామన్న, కౌన్సి లర్స్ అయ్యోరి వేణుగోపాల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, సంఘనబట్ల దినేష్,ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణ కాంగ్రెస్ చీపురుశెట్టి రాజేష్, గరిగే రమేష్,కస్తూర్బాస్కూల్, కళాశాల విద్యార్థులు,మున్సిపల్ స్టాఫ్ సిబ్బంది, ఆర్పీ లు ప్రజలు తదిరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రణాళికపై సమీక్ష సమావేశం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మహమ్మద్ సలీం సమీక్ష సమావేశం జరిగింది. ఈసందర్భంగా మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శి లతో ఇందిరమ్మ ఇండ్లు , స్వచ్ఛత హి సేవ, గ్రామ పంచాయతీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి ప్రణాళిక ల పైన సమీక్ష నిర్వహించి పలు సుచనలు చేశారు. ఈకార్యక్రమం లో మండల పంచాయతీ అధికారి రామకృష్ణ రాజు,పంచాయతీ కార్యదర్శులు,ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 20న సామాజిక తనిఖీ ప్రజావేదిక

**చురకలు,విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 18 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో సెప్టెంబర్ 20 న సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కృపాకర్ తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలం లో 1,ఏప్రిల్ 24 సం,నుండి 31 మార్చి 25 సం, వరకు జరిగిన ఉపాధి పనులకు సంబంధించి గ్రామాల్లో ఈనెల 6 నుండి 19 వరకు తనిఖీలు నిర్వహించి గ్రామ సభల్లో చర్చించిన విష యాలపై ప్రజావేదిక నిర్వహిస్తు న్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఉద యం10గంటలకు ప్రారంభమ య్యే ప్రజావేదికకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 18 :** మెట్పల్లి మండలంలోని చింతలపేట గ్రామ మాజీ సర్పంచ్ తోట్ల చిన్నయ్య యాదవ్ తండ్రి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని గురువారం అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు పలమూరు మల్లేష్ యాదవ్,యాదవ సంఘ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట రాష్ట్ర కమిటి సభ్యులు వెంకటస్వామి, మల్లేష్ యాదవ్,లక్కం మల్లేష్ యాదవ్, గంగారాజం యాదవ్,బండారి వెంకటేష్ యాదవ్ కలుసాని రాజన్న యాదవ్, సుధాకర్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు రేబ్బటి రాజశేఖర్ యాదవ్,మల్లేష్ యాదవ్ సతీష్ యాదవ్ డా.రాజగంగరాజం యాదవ్,రమేష్ యాదవ్ తదితరులున్నారు.

## విద్యార్థులకు ఎనిమియా పరీక్షలు




**చురకలు విలేకరి,జగిత్యాల, సెప్టెంబర్ 18 :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సింగాపూర్ విద్యార్థినులకు ఉచితంగా ఎనిమియా రక్త పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ హేమంత్, కోశాధికారి డాక్టర్ సుధీర్, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ శ్రీలత,డాక్టర్ సుమన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్, పిఆర్‌టి యుటిఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను పోషించని కొడుకులకు కౌన్సిలింగ్

**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 18 :** కరీంనగర్ జిల్లా కలెక్టర్,జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశాల మేరకు వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన ఖంభాల రాయమల్లు భార్య చెన్నమ్మని తన ఇద్దరు కుమారులు పోషించడం లేదని హుజురాబాద్ ఆర్డిఓకి ఫిర్యాదు చేయగా ఆర్డీఓ హుజురాబాద్ రాయమల్లు పోషణ నిమిత్తం ఇద్దరు కుమారులను ఒక్కొక్కరిని నెలకు 4000 రూ.. ఇవ్వాలని ఆదేశం ఇచ్చారు.ఆర్డిఓ



ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తున్నారా లేదా అనే విషయమై జిల్లా కలెక్టర్ ,జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలోని టీమ్ మెంబర్స్ విచారణ చేపట్టగా తన కుమారులు తనను పోషించడం లేదని రాయమల్లు తెలుపగా ఇద్దరు కుమారుల కు కౌన్సిలింగ్ నిర్వహించి తల్లి దండ్రులనీ పోషించాలని పోషించనిచచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలుపగా కౌన్సిలింగ్ తదనంతరం తన ఇద్దరు కుమారులు తల్లిదండ్రులా పోషణను చూసుకుం టామని, ఇద్దరి కుమారుల ద్వా రా 16000 రూపాయలు ఇప్పించారు. విచారణలో ఆర్ ఐ రవి,డివిసి కౌన్సిలర్ పద్మావతి చైల్డ్ హెల్ప్ లైన్ సాయికిరణ్ గౌడ్ పోలీస్ కానిస్టేబుల్ పి. వినోద్ కుమార్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**-మళ్లీ వచ్చే జన్మ దినోత్సవాన్ని ఆది శీనన్న మంత్రి హెూదాలో జరుపుకోవాలి**

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వంగగిరిధర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 18 :** ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాసన్న మళ్లీ వచ్చే జన్మ దినోత్సవాన్ని మంత్రి హెూదాలో జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకాంక్షించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా ఆలయంలో ఆయన పేరిట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ ప్రధాన పూజారి గుండయ్యశర్మ ఆధ్వర్యంలో అర్చాన చేయించారు.ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ, పట్టణ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు చెన్ని బాబు ఆధ్వర్యంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో అర్చనా కార్యక్రమాన్ని పాత బస్టాండులో కేక్ కట్ చేసి జన్మ దినోత్సవ కార్యక్ర మాన్ని అనంతరం ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు సేపులు అరటి పండ్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచిపెట్టారు.అనం తరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వంగగిరిధర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డిలు మాట్లాడుతూ ఆది శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆయన మరెందరికో ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. వారు మాట్లాడుతూ ప్రతి నిత్యం షెడ్యూలు ప్రకటించి దాని ప్రకారంగా వేములవాడ నియోజకవర్గంలో ప్రజల మధ్యల తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని ఒకవైపు అభివృద్ధి మరో



వైపు సంక్షేమం కోసం కృషి చేస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నా ప్రజా నాయకుడు ఆది శ్రీనన్న అని వాళ్ళు కొనియాడారు.సిరిసిల్ల నియోజకవర్గాన్ని కూడా తన నియోజకవర్గం లాగా మహేందర్రెడ్డి అన్నతో శ్రీనన్న కలిసి పనిచేస్తున్నారని వారు గుర్తు చేశారు. శ్రీనన్న చేస్తున్న పనులను గుర్తించి తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి శీనన్నకు మంత్రి పదవిలో చోటు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అద్యక్షులు చెన్ని బాబు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సాహెబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి పందిళ్ల లింగం గౌడు, బండారి బాల్రెడ్డి దండు శ్రీనివాస్ సిరిపురం మహేందర్, నంది కిషన్ ఎడ్ల రాజ్ కుమార్, లాల్ బాయి,తాజా మాజీ సర్పంచులు రవీందర్ గుప్తా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుజ్జి లింగి సంతీష్ గౌడ్, గంట అంజా గౌడ్, మామిళ్ల కిషన్ శ్రీనివాస్ రెడ్డి సాయి ప్రేమ్, అనిల్ నాయక్ బాలచందర్ నాయక్, కదిరే శ్రీనివాస్ గౌడ్ గుర్రపు రాములు మొగుళ్ళ మధు యాదవ్, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, పుల్లయ్య గారి తిరుపతి గౌడ్ గంట వెంకటేష్ గౌడ్, రామ్ సింగ్ నాయక్, నెమలికొండ సత్తయ్య, బాల్రాజ్ రమేశ్ గౌడ్, చెరుకు ఎల్లయ్య యాదవ్, మిర్యాలుకర్ చందు సోషల్ మీడియా ప్రతినిధి బిపేట రాజకుమార్, ఇలియాస్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవ దళ్ నియోజకవర్గ అధ్యక్షునిగా తాళ్లపల్లి రాజు

**చురకలు ప్రతినిధి, హనుమ కొండ సెప్టెంబర్ 18 :** కాంగ్రెస్ పార్టీ సేవా లాల్ పశ్చిమ నియో జకవర్గ అధ్యక్షు నిగా హనుమ కొండ నగరంలోని వడ్డేపల్లి ప్రాంతానికి చెందిన తాళ్లపల్లి రాజు ను హనుమకొండ జిల్లా సేవాదళ్ అధ్యక్షు లు



బొచ్చు చందర్ నియమిం చారు. నియామక పత్రాన్ని పశ్చిమ ఎమ్మెల్యే నారాయణ రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భం గా రాజు మాట్లాడుతూ తన నియమకా నికి సహకరించిన కాంగ్రెస్ సేవ దళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , కాంగ్రెస్ సేవాదళ్ ఉమ్మడి జిల్లాల కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి , హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నారు.తను రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ తీసుకునే కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తానని ఆయన అన్నారు.

## కక్షపూరిత అరెస్టులను సహించం

**-జిల్లా ఉపాధ్యక్షులు కొండ్ర వెంకన్న గౌడ్**

**చురకలు ప్రతినిధి కమాన్పూర్ సెప్టెంబర్ 18 :** కక్షపూరిత అక్రమ అరెస్టులను సహించేది లేదని పెద్దపల్లి జిల్లా మోకు దెబ్బ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ ప్రముఖ కళాకారుడు కొండ్రా వెంకన్న గౌడ్ హెచ్చరించారు. మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ ను అర్ధరాత్రి అక్రమ అరెస్టు చేయడం అప్రజాస్వామికమాని, పెద్దపెల్లి జిల్లా మోకు దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు కొండ్ర వెంకన్న గౌడ్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులపై వి డి సి జరిపిన దాడి పై స్పందించిన అమరవేణి నర్స గౌడ్ ను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసి వేధించడం



సరైంది కాదని, అన్నారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవా లని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని, హెచ్చ రించారు. గీత కార్మికులపై ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరారు.

## 21న సీనియర్ ఎమ్మార్పీఎస్ సమావేశం




**చురకలు ప్రతినిధి కమాన్పూర్ సెప్టెంబర్ 18 :**ఈనెల 21 న ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు పెద్దపల్లి ఎన్ఎస్ పంక్షన్ హాల్లో సీనియర్ ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర నాయకులు గొర్రె రాజయ్య, తోకల మల్లేష్, దాసరి ఎల్లయ్య, మాతంగి గీత తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన ఉద్యమ ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎబిసిడి వర్గీకరణకు ఆమోదం తెలపడం, అమలుకు చర్యలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశానికి దేవని సతీష్ మాదిగ, అల్లారం రత్నం హాజరవుతున్నట్లు చెప్పారు.ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో వివిధ రంగాల్లోని మాదిగ జాతి మేధావులు, సంఘాల నాయకులు, మాదిగలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 18 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో సేవా కార్యక్రమం మండల అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో గుడి ఆవరణలోని పిచ్చి గడ్డి వ్యర్థమైన మొక్కలను తొలగించడం జరిగింది స్వచ్ఛభారత్ నిర్వహించడం జరిగింది కన్వీనర్లు మరియు మండల కో కన్వీనర్లు .సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇన్చార్జులు జిల్లా పదాధికారులు మండల పదాధికారులు వివిధ మోర్చార నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంథనిలో సీబీఐ విచారణ

**-అడ్వకేట్ దంపతుల హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన బృందం**

**-వామన్ రావు తండ్రి నుంచి వివరాల సేకరణ**



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ (మంథని) సెప్టెంబర్ 18 :** అడ్వకేట్ గట్టు వామన్ రావు దంపతుల జంట హత్య దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించిన విషయం అందరికీ తెలిసిందే. అడ్వకేట్ వామన్ రావు దంపతుల హత్య కేసులో సీబీఐ విచారణ ప్రారంభమైంది. గురువారం పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు విచారణ చేపట్టారు. హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్రావు దంపతుల హత్య కేసులో ఏడుగురు నిందితులు బెయిల్పై ఉన్నారు. వామన్రావు దంపతుల హత్య కేసులో మాజీ ఎమ్మెల్యే హస్తం ఉందని తండ్రి కిషన్రావు ఆరోపణల నేపథ్యంలో సీబీఐ అధికారులు విచారణ ప్రారంభించారు. అనంతరం మంథని కోర్టు ప్రాంగణంలో వామన్ రావు తండ్రి కిషన్ రావు, వామన్ రావు తమ్ముడు చంద్రశేఖర్ నుంచి వివరాలను సీబీఐ అధికారులు సేకరించారు. హత్య జరిగిన ప్రదేశాన్ని సీబీఐ బృందం పరిశీలించింది. మంథనికి సీబీఐ ఎంట్రీ ఇవ్వడంతో ఏం జరుగుతుందోనని రాష్టం, జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది

# స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి

**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 18 :**
బీజేపీ పార్టీ వీణవంక మండలం శాఖ అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో సేవాపక్షం అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం వల్బాపూర్ బతుకమ్మ ఘాట్ దగ్గర స్వచ్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులుకృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు .ప్రధాని నరేంద్ర మోడీ 2014 అక్టోబర్ 2న మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతావనిని సాధించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించి, స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు.



పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని సినీ ప్రముఖులు రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలందరికీ భాగస్వాములను చేసి విస్తృత ప్రచారం నిర్వహించారు అన్నారు. దానికి తగ్గట్టుగా ఆచరణ చేసి చూపించారని,చెత్త సేకరణ యంత్రాలన్నీ అందులో భాగమేనని కొనియాడారు . ప్రజలంతా పరిసర ప్రాంతాలన్నీ స్వచ్ఛతగా ఉంచాలని పిలుపునిచ్చారు. ప్రతిపల్లెలో స్వచ్ఛతకు మారుపేరుగా మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టారు ప్రతి ఆడపడుచు గౌరవం పెంచే విధంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం దేశంలో చేపట్టారు. ప్రతి పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని అన్నారు. గ్రామానికి అంగన్వాడి కేంద్రం స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణంకు కేంద్ర నిధులతో14 లక్షలు మంజూరు చేశారు.పల్లెలు బాగుండాలంటే స్థానిక సంస్థల్లో బీజేపీకే పట్టం కట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహారాజు కన్వీనర్ ముత్యల రవీందర్,కో కన్వీనర్ దాసరి భాస్కర్,కొమ్మిడి శ్రీనివాస్‌రెడ్డి మరుమళ్ళ కొమురయ్య,అడిచర్ల రాజు, రాయమల్లు,ఉడుత కుమార్, కొండల్ రెడ్డి,స్వామి, బూతు అధ్యక్షులు మహేష్, సత్యనారాయణ, సదానందం జీడి రాజు, మహేందర్, సాగర్ రమణ వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# పని ప్రదేశాల్లో ఫిర్యాదుల కమిటీ తప్పనిసరి

**-లైంగిక వేధింపుల నివారణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 18 :** ప్రభుత్వ, ప్రైవేటు, సంస్థలు కంపెనీలు, కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నివారణకు అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయడం తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టంపై జెడ్పీ సమావేశ మందిరంలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ సభ్యులకు వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పది మంది కంటే ఎక్కువ కార్మికులు లేదా ఉద్యోగులు ఉన్న అన్ని సంస్థలు, కంపెనీలు కార్యాలయాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు పూర్తి చేయాలన్నారు. కమిటీ సభ్యుల వివరాలు, ఫోన్ నెంబర్లు, లైంగిక వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్లు ప్రదర్శించాలని ఆదేశించారు.పది మంది కంటే తక్కువ కార్మికులు లేదా ఉద్యోగులు ఉంటే వారిని జిల్లా లేదా మండల నోడల్ యూనిట్లో చేర్చాలన్నారు. ప్రైవేట్ సెక్టార్లకు సంబంధించి సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు అంతర్గత ఫిర్యాదుల కమిటీలను పర్యవేక్షించాలని ఆదేశించారు. వీటి పర్యవేక్షణకు ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించాలని అన్నారు.లైంగిక వేధింపులకు గురైన బాధితురాలు తప్పనిసరిగా తమ సంస్థ లేదా కార్యాలయంలోని ఐసీసీలో ఫిర్యాదు చేయాలని, వివరాలు గోప్యంగా ఉంటాయని అన్నారు. అదే తరుణంలో మహిళలకు మేలు చేసే ఈ చట్టాన్ని దుర్వినియోగం చేయరాదని సూచించారు.అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ అంతర్గత ఫిర్యాదుల కమిటీ జిల్లా స్థాయి కమిటీకి అనుబంధంగా ఉంటుందని తెలిపారు. ఐసీసీలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా కమిటీకి తీసుకురావచ్చని సూచించారు. వేధింపులకు గురైన మహిళ 90 రోజుల్లోగా తన ఫిర్యాదును సమర్పించాలన్నారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేష్ మాట్లాడుతూ అంతర్గత ఫిర్యాదుల కమిటీ, జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీ విధులు, బాధ్యతలను వివరించారు. మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంలోని పూర్తి అంశాలపై కార్యక్రమానికి హాజరైన అంతర్గత ఫిర్యాదుల కమిటీ సభ్యులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ సబిత, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, అడిషనల్ డీఎంహెచ్వో సుధా, అడిషనల్ డిఆర్డీవో రవికుమార్, ట్రస్మా చైర్మన్ శేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో దుద్దిళ్ల కుటుంబం స్థానం సుస్థిరం

**-శ్రీపాద రావు గారి ప్రతిష్టను ఎవరూ దెబ్బతీయలేరు**
**-ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 18 :** సెంటినరీ కాలనీ లోని ఐ ఎన్ టి యు సి లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో నిజాయితీ, క్రమశిక్షణ, కష్టపడి సాధించిన నాయకుడిగా ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న దుద్దిళ్ల శ్రీపాద రావు గారు మీద మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన అనుచిత వ్యాఖ్యలు వారి అసహనాన్నీ, సీబీఐ రాకతో భయపడి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ ప్రజలలో అశాంతిని నెలకొల్పేల చేయడం మానేయాలి. ప్రజల కోసం జీవితాంతం కృషి చేసిన, ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన, వందలాది కుటుంబాలకు ఆదర్శంగా నిలిచిన శ్రీపాద రావు గారిని ఇలా తక్కువ చేసి మాట్లాడటం అసహనీయమైన విషయం. రాజకీయంగా వాదనల్లో ఓడిపోయిన వారు, ప్రజాదరణ లేని వారు మాత్రమే ఇలాంటి అసభ్య పదజాలానికి దిగి వస్తారు.మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన వ్యాఖ్యలు ఆయన అవకాశ రాజకీయ దివాళా తీరు అని మేము భావిస్తున్నాం.మేము స్పష్టంగా చెబుతున్నాం – రాష్ట్ర మంత్రివర్యులు దూదిళ్ళ శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధిని, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దూదిళ్ల శ్రీను బాబు ప్రజలకు అండగా ఉండే విషయాన్ని , అలాగే దుద్దిళ్ల శ్రీపాద రావు గారి ప్రతిష్టను ఎవరూ దెబ్బతీయలేరు. ప్రజల గుండెల్లో దుద్దిళ్ల కుటుంబం స్థానాన్ని ఏ ఒక్కరైనా కించపరచలేరు. ఈ తరహా వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పకపోతే, ప్రజా తీర్పు ఆయనకు సరైన బుద్ధి చెబుతుంది అని తెలిపారు.అనంతరం పీవీ గౌడ్ మాట్లాడుతూ ఒకసారి గెలిపించిన తర్వాత హత్య రాజకీయాలు ,కులాల మధ్య చిచ్చుపెట్టే రాజకీయాలు చేసే మీ బుద్ధి తెలిసాక ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పిన విషయం మరచిపోకూడదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శులు ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమారస్వామి, మడ్డి రాజకుమార్, బిక్షనాయక్, బ్రాంచ్ కార్యదర్శులు నరెడ్ల శ్రీనివాస్ రావు, సత్రం సమ్మయ్య, సాయికృష్ణ,అడ్వైసర్ జక్కుల దామోదర్ రావు, పిట్ సెక్రటరీలు రామిండ్ల మనోహర్, కె న్ చారి మరియు నాయకులు గిరవేన కొమురయ్య, బుద్దే సదానందం, సుమన్ ,రమేష్ బాబు,లింగ రెడ్డి , ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయండి

**-మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేయించిన క్రాంతి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 18 :** ప్రభుత్వపరంగా సరఫరా చేసే చేప పిల్లలను సత్వరమే పంపిణీ చేయాలని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పెద్దపల్లి జిల్లా డైరెక్టర్ పోతనమైన క్రాంతి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కోరారు.
గురువారం హైదరాబాద్లోని బంజారాహిల్స్ లో గల మంత్రి శ్రీధర్ బాబు ఇంటి వద్ద కలిసి వినతిపత్రం అందజేశారు. వర్షాకాలం ప్రారంభమై చెరువులు కుంటలు జలకలతో కలకలాడుతున్నాయని ఇప్పటివరకు చేప పిల్లలు ప్రభుత్వపరంగా రాలేదని వెంటనే ప్రభుత్వపరంగా వచ్చేలా చర్యలు గైకొనాలని క్రాంతి కుమార్ శ్రీధర్ బాబును కోరారు. ఈ విషయంపై ఆయన సానుకూలంగా స్పందించారు.

# ఆపరేషన్ సింధూరం స్వచ్ఛభారత్ చిత్రలేఖన కార్యక్రమం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 18 :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని( సేవాపక్షం) కార్యక్రమాలలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల మహిళా మోర్చా ఆధ్వర్యంలో విజ్ఞాన్ స్కూల్లో చిత్రలేఖన కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో 20 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఆపరేషన్ సింధూర్ స్వచ్ఛభారత్ ఆల్గాం దాడిని చిత్రీకరించి మంచి ప్రతిభను కనబరిచారు కార్యక్రమంలో మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ గంభీరావుపేట మండల అధ్యక్షురాలు జమున జిల్లా కార్యదర్శి రజిత బూత్ అధ్యక్షురాలు స్వరూప తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 18 :** రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు గురువారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 168 ఖాళీ క్వార్టర్లు ఉండగా, మెడికల్, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 56 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 08 మంది ఉద్యోగులు హాజరై, 08 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటుజియం యం.రామ్మోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, టి.మల్లిక, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డివై.పియం వి.సునీల్ ప్రసాద్, సివిల్ విభాగం అధికారి ఫణీంద్ర, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి

**-ఎంపీడీవోకు వినతి పత్రం అందించిన శ్రీజ లక్ష్మీరాజం**



**చురకలు విలేకరి, ఎండపల్లి, సెప్టెంబర్ 18 :** ఎండపల్లి మండలం లోని గుల్లకోట గ్రామంలో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న నూతన గ్రామపంచాయతీ పూర్తి చేసి గ్రామాభివృద్ధికి సహకరించాలని సామాజిక సేవకులు శ్రీజ లక్ష్మీరాజం ఎండ పల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పాత గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థలో ఉండి పగుళ్లు ఏర్పడి,వర్షాకాలంలో నీళ్లు లోపలికి వచ్చేసి,గోడలకు పదును చేరి గ్రామ రికార్డులకు రక్షణ లేకుండా పోతుందేమోనని ఆందోళన చెంది, స్థానికురాలిగా, గ్రామపంచాయతీ సమస్యను తెలియజేస్తూ,గత ప్రభుత్వం తెలంగాణలోని అన్ని గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న గ్రామపంచాయతీ భవనాలను తొలగించి నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేపట్టింది దానిలో భాగంగా గుల్లకోట గ్రామానికి కూడా నూతన గ్రామపంచాయతీ భవనం మంజూరు అయింది, కొంత పనులు జరిగాక అసంపూర్తిగా నిర్మాణం ఉండడంతో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పూర్తి కాలేక మరోపక్క ఉన్నటువంటి పాత గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థలో ఉండడంతో,ఎక్కడి గొంగడి అక్కడే అన్నట్లు నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం మధ్యలోనే ఆగి పోయింది,పాత భవనంలో కూడా సరైన వసతులు లేక పంచాయతీ సిబ్బంది నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం జరిగిన ప్రజాపాల దినోత్సవానికి గ్రామపంచాయతీకి హాజరైన క్రమంలో ఈ రకమైన పరిస్థితి నీ వచ్చిన ప్రజలు గమనించడంతో, సమస్య వెలుగులోకి వచ్చింది, వర్షాకాలంలో గోడలకు పై కప్పుకు పగుళ్లు ఏర్పడి పైకప్పు నుంచి నీరు కురవడంతో పాటు స్టోర్‌రూం ,గోడలకు పదును వచ్చి కూలి పోయే ప్రమాదం లేక పోలేదు అలాగే ఉన్న రికార్డులకు,వస్తువులకు సైతం రక్షణ లేకుండా పోయిందని స్థానిక నివాసురాలిగా ఆవేదన వ్యక్తం చేస్తూ,ఇప్పటికైనా నూతనంగా కొలువు తీరిన ప్రజా ప్రభుత్వం,అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న నూతన గ్రామ పంచాయతీ భవనం పూర్తిచేసి ప్రజలకు, ఇబ్బందులు తొలగించాలని మనవి చేస్తున్నాం, అలాగే గ్రామంలోని పలు కాలనీలో వర్షాలకు బురదమయం కాగా, పలు ఇళ్ల ముందు నీరు నిలిచి, తక్షణమే బురద ఉన్న ప్రాంతం చోట రోడ్లు మట్టితో నైనా మరమ్మతులు చేపట్టాలని, గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.

# బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**-నంచర్ల రామాలయంలో పరిసరాల పరిశుభ్రత బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**



**చురకలు విలేకరి, పెగడపెల్లి , సెప్టెంబర్ 18 :** మండలంలోని నంచర్ల గ్రామంలో 1300 సంవత్సరాల క్రితం నిర్మించబడిన అతి ప్రాచీనమైన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి అధ్యక్షతన స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని జాతీయ పార్టీ ఆదేశానుసారం 15 రోజుల పాటు సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ ప్రపంచ నాయకుడు యుగ పురుషుడు గౌరవ మాన్యశ్రీ దామోదర్ దాస్ నరేంద్ర మోడీ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భారతదేశాన్ని సుభిక్షంగా పాలించి భారత ప్రజలకు రక్షకునిగా సేవకుడిగా సేవలు అందించే విధంగా ఆ శ్రీరామ చంద్రుడు సహకరించాలని సీతా సమేత శ్రీరామచంద్రుని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణం లోని పరిసరాలను పరిశుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రామ్ ఇంచార్జ్ కట్ట మహేష్ మండల కన్వీనర్ జక్కుల హరీష్ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చింతకింది అనసూయ మండల ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య ఉపాధ్యక్షుడు సాయిల్ల తిరుపతి కార్యదర్శి కడారి జనార్దన్ అంకం అనిల్ యువమోర్చ నాయకులు చేపూరి సురేశ్ నిఖిల్ గౌడ్ పలుమారు అంజన్న

## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ భారత్



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 18 :** ప్రధాని నరేంద్రమోడి జన్మదినం సందర్భంగా రాష్ట్ర బిజెపి శాఖ పిలుపు మేరకు గురువారం జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి వద్ద బిజెపి శ్రేణులు సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా రోడ్లను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు కొక్కు గంగాధర్, జిల్లా కార్యదర్శి సాంబారి కళావతి, కోశాధికారి దశరథ్ రెడ్డి, నాయకులు దివాకర్, సుంచు సురేష్, ఆముద రాజు,భాను శ్రీ. లక్ష్మి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణుల శ్రమదానం



**చురకలు విలేకరి,మల్యాల, సెప్టెంబర్ 18 :** దేశ ప్రధాని నరేంద్ర మోడి జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం మల్యాల మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు శ్రమదానం చేపట్టారు. బ్లాక్ చౌరస్తా నుండి ఎక్స్ రోడ్డు వరకు బిజెపి శ్రేణులు రోడ్డును ఊడ్చి, గుంతలను పూడ్చి వేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం, కిల్లెట్ రమేష్, బోట్ల ప్రసాద్, బొమ్మెన పరమేష్, సంబాల గంగాధర్, సంత శ్రీకాంత్ రెడ్డి, కటకం లత. పులి సంకీర్తి, డబ్బు గోవర్ధన్ రెడ్డి, గుండెటి గంగారం, ముత్యాల మధు, కటకం హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత పోలీసు అధికారి మహమ్మద్ లియాఖత్ అలీ ఖాన్ మృతి



**పలువురి సంతాపం**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 18 :** పూర్వ కరీంనగర్ జిల్లా జగిత్యాల కు చెందిన పోలీస్ అధికారి మహమ్మద్ లియాకత్ అలీ ఖాన్ గురువారం హనుమకొండలోని ఆయన స్వగృహంలో కన్నుమూశారు. ఆయన 1986లో పోలీసు శాఖలో ఎస్సై గారు చేరి అంచెలంచెలుగా ఎదిగారు. అడిషనల్ ఎస్పీగా ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన మృతికి సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి లియాకత్ అలీ ఖాన్ ఇంటికి వెళ్లి ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు.

## ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 18 :** ధర్మపురి పట్టణంలో ని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గురువారం బొడ్డెమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ గంగపుత్ర మహిళలు ఒక చోట చేరి బొడ్డేమ్మ ను పేర్చి పాటలు పాడుతూ వేడుక జరుపుకున్నారు. బొడ్డెమ్మ ను కుల సంఘంలోని పెళ్ళి కానీ అమ్మాయి కి ఎత్తడం వీరి ఆనవాయితీగా వస్తోంది. ఎత్తిన బొడ్డెమ్మ ను ఊరేగింపు గా మహిళలు అంత కలిసి డీజె పాటల నడుమ కోలాటాలు ఆడుతూ పట్టణంలో ని ప్రధాన వీధులు అయిన నది చౌరస్తా అక్కడి నుండి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయం ముందు నుండి గోదావరి కి వెళ్లి బొడ్డెమ్మ తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ్ పక్వాడ్ కార్యక్రమం



**చురకలు విలేకరి,జగిత్యాల,సెప్టెంబర్ 18 :** జగిత్యాల అర్బన్ అంగన్వాడీ టీచర్లకు పోషణ్ పక్వాడ్ శిక్షణ కార్యక్రమం మహిళా శిషు సంక్షేమ శాఖ అధికారులు ఘనంగా నిర్వహించారు. జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు జగిత్యాల సిడిపిఓ మమతా గురువారం జగిత్యాల అర్బన్ అంగన్వాడీ టీచర్లకు పోషణ్ బి పడాయి బి కార్యక్రమం గురించి అవగాహనా శిక్షణ ఇచ్చారు. మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మొదటి రోజు ప్రీ స్కూల్ మెటీరియల్ తయారు చేయడంతో పాటు అందుకు తగిన విధంగా శిక్షణ ఇచ్చారు. రెండవ రోజు పోషణ్, మూడవ రోజు పోషణ్ బి పడాయి బి గూర్చి ట్రైనింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు కవితారాణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 18 :** స్వస్త్ నారి....స్వస్త్ పరివార్ అభియాన్ లో భాగంగా మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల పట్టణంలోని ఖిలగడ్డ అర్బన్ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు కుటుంబ బాధ్యతలతో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రతి మహిళ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య ఉప కేంద్రాల్లో సైతం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువల జ్యోతి లక్ష్మణ్, జిల్లా ఉప వైద్యాధికారి డా.శ్రీనివాస్, ప్రోగ్రామ్ అధికారి డా.ఆకుల శ్రీనివాస్, వైద్యాధికారి సంతోష్, మైనార్టీ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

**-పలువురి అభినందన**



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్ , సెప్టెంబర్ 18 :** హుజురాబాద్ కు చెందిన 1987-88 ఎస్ ఎస్ సి బ్యాచ్ ప్రభుత్వ హైస్కూల్ పూర్వ విద్యార్థులు ఆపదలో ఉన్న తమ మిత్రుడికి సహాయం అందించి ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళితే లో చదువుకున్న చనుమల్ల ప్రసాద్ అనే మిత్రుడు గత 12 సంవత్సరాలుగా కిడ్నీ సంబంధం వ్యాధులతో బాధపడుతున్నాడు. కాగా గురువారం పూర్వ విద్యార్థులు తమ మిత్రుడైన ప్రసాద్ ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పూర్వ విద్యార్థుల సంఘమైన "ఎదులాపురం మిత్ర సేవ సమితి" పేరుమీద కు వైద్య ఖర్చుల కింద రూ.35,500/- నగదును ఆర్థిక సహాయంగా అందించారు. అయితే గతంలో కూడా ఇలాగే ఆర్థిక సహాయం అందించడం గమనార్హం. ఆర్థిక సహాయం చేసిన మిత్రులకు ప్రసాద్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఇదిలాపురం సేవా సమితి అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి గంగిశెట్టి రవీందర్, కోశాధికారి జెల్ల రాంబాబు, పాల కిషన్ మాజీ కౌన్సిలర్, ప్రసాద్, ప్రతాప సతీష్, శ్రీనివాస్, రమేష్ తదితరు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే ఆపదలో ఉన్న మిత్రుడిని ఆదుకున్న పూర్వ విద్యార్థులను మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయకుమార్, బి ఆర్ ఎస్ నాయకులు గందె శ్రీనివాస్, సింగిల్ విండో అధ్యక్షుడు కౌరు సుగుణాకర్ రెడ్డి, విడపు రాజు, చింత శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

# మోడీ ప్రభుత్వ సారధ్యమే దేశానికి శ్రీరామరక్ష


**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ సెప్టెంబర్ 18 :** భారతదేశానికి మోడీ ప్రభుత్వ సారాధ్యమే శ్రీరామరక్ష లాంటి దని బిజెపి జిల్లాఅధికార ప్రతినిధి , సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర,బిజెపి తిమ్మాపూర్ మండలసేవ పక్వాడ అభియాన్ తిమ్మాపూర్ మండల కన్వీనర్,కో కన్వీనర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ , ఎర్రోజు లక్ష్మణ్ అన్నారు. సేవా పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా గురువారం రోజు న అలుగునూరు పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ, శ్రీ రామ సాయి దేవాలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ మండల బిజెపి నేతలు దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొంతల కళ్యాణ్చంద్ర, కొయ్యడ శ్రీనివాస్,ఎర్రోజు లక్ష్మణ్ లు మాట్లాడుతూ సేవా పక్వాడ కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టాలని పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యం లో ఇక్కడి దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రపరచడం జరిగిందని తెలిపారు. మోడీ ప్రభుత్వం 2014 లోఅధికారం లోకి వచ్చిన తర్వాత స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా అమల్లోకి తీసుకువచ్చిందన్నారు. ఇట్టి స్వచ్ఛభారత్ ముఖ్య ఉద్దేశం మన చుట్టూ ఉన్న పరిసరాలు చెత్త చెదారం లేకుండా శుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలంతా ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దేశంలో 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తుందన్నారు. దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దాలనే సంకల్పం లక్ష్యంతో పరిపాలన కొనసాగిస్తుందని తెలిపారు. మోదీ ప్రభుత్వ సాహసోపేత,చారిత్రక



నిర్ణయాలతో భారతదేశ దిశాదశ మారిందని,నేడు దేశం అన్ని రంగాలలో ప్రపంచ దేశాలతో పోటీ పడుతుంద న్నారు. భారతదేశ నేడు బలమైన ఆర్థిక శక్తిగా అవతరించిందని,ఇది మోదీ నాయకత్వంలోనే సాధ్యమైందన్నారు. దేశ ప్రజలంతా మోడీ ప్రభుత్వంపై ఎంతో విశ్వాసంతో ఉన్నారని,అందుకే వరుసగా మూడు సార్లు మోడీకి ప్రధానిగా అవకాశం కల్పించారని తెలిపారు. బిజెపి జనం గుండెల్లో ఉందని, ఆ స్థానాన్ని ఎవరు తుడిచి పెట్టలేరన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్ ,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బోనాల మోహన్ ,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుడా అభివృద్ధి పనులు.. ఇతర కార్యకలాపాలపై సమీక్ష

**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రఫుల్ దేశాయ్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 18 :** శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యకలాపాలపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,సుడా వైస్ ఛైర్మన్,మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ సమీక్ష నిర్వహించారు. సుడా కార్యాలయంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా కరీంనగర్ నియోజకవర్గంతో పాటు చొప్పదండి,మానకొండూర్ నియోజక వర్గాలలో పలు అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు నగరంలో మిగిలి పోయిన పలు కూడళ్ల సుందరీకరణ సుడా పరిధిలో చేపట్టబోయే నూతన లేఅవుట్లు తదితర అంశాలపై చర్చించి నట్టు నరేందర్ రెడ్డి తెలిపారు. సుడా కమర్షియల్ బిల్డింగ్ మరియు ఐడీఎస్ ఎంటి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సుడా పరిధిలో నూతన లేఅవుట్లు ఏర్పాటు చేయాలని అందుకు గతంలో గుర్తించిన ప్రాంతాలపై రెవెన్యూ, ల్యాండ్ సర్వే మరియు సంబంధిత అధికారులతో కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి నివేదిక తయారు చేసి లేఅవుట్లు చేయాలని నిర్ణయించి నట్టు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. వన్ టౌన్ పోలీస్టేషన్ ఎదురుగా చొక్కారావు ఐల్యాండ్ పక్కన ఉన్న ఐల్యాండ్ సుందరీకరణ చేయాలని నగరలోని ప్రధాన రోడ్లలో గల నాలాల బ్రిడ్జిలపై ఇరువైపులా హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో బ్రిడ్జి మాదిరిగా ప్లాంట్స్ తో సుందరీకరణ చేయాలని నిర్ణయించామని నరేందర్ రెడ్డి తెలిపారు. చొప్పదండి నియోజక వర్గంలోని కొక్కెరకుంట కోనాయపల్లి రోడ్డుకు నిధులు కేటాయించడం జరిగిందని ఇంకా పలు అభివృద్ధి పనులు మరియు సుడాకు అభివృద్ధి చార్జీలు కట్టని పెట్రోల్ బంకులకు నోటీసులివ్వాలని కమర్షియల్ గా నడుపుతూ సుడా అభివృద్ధి పన్నులు చెల్లించని ఫామ్ లకు కూడా నోటీసులివ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశం లో సీపీవో ఆంజనేయులు, ఎస్ఈ రాజ్ కుమార్,ఈఈ రొడ్డ యాదగిరి,డిఈఈ రాజేంద్ర ప్రసాద్, టీపీవో శ్రీధర్ ప్రసాద్,టీపీఎస్ సంధ్య, అజ్మల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సర్వీసు రూల్స్ సాధిస్తాం




**-ఎస్టీయూ టియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. సదానందం గౌడ్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 18 :** సుదీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న ఉపాధ్యాయ సర్వీసు రూల్స్ ను సాధిస్తామని ఎస్టీయూ టియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. సదానందం గౌడ్ అన్నారు. బుధవారం జగిత్యాలలో నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ఉపాధ్యాయులకు ఎంఈఓ,డిప్యూటీ ఈవో,డైట్ మరియు జూనియర్ లెక్చరర్ పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. నూతన పీఆర్సీ అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. పీఆర్సీ గడువు ముగిసి రెండేళ్లైనా, నివేదిక బహిర్గతం చేయక పోవడం, సరి కాదన్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యా యులకు ఒక సారి బదిలీలు,రెండు సార్లు పదోన్నతులు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతరహాలో బదిలీల కు సంబంధించి యాక్ట్ రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పటికప్పుడు ఎస్టీయూ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. సిపియస్ రద్దు,పెండింగులో ఉన్న డిఎలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జి.పి.ఎఫ్ , గ్రూప్ ఇన్సూరెన్స్,సరెండర్ లీవ్ తదితర బిల్లులను క్లియర్ చేయాలని కోరారు. 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు డిప్యూటేషన్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. కెజిబివి పాఠశాల ల్లో పనిచేస్తున్న సీఆర్టీ ఉపాధ్యాయులకు అన్నిరకాల సెలవులతోపాటు, మినిమం టైం స్కేల్ మంజూరు చేయాలని కోరారు. ఇటీవల పదోన్నతి పొందిన సంఘ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, భైరం హరికిరణ్ లతో పాటు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జుట్టు గజేందర్,రంగారావు,సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సాభేర్ అలీ, రాష్ట్ర నాయకులు శనిగారపు రవి, రవీందర్,శివ రామ కృష్ణ,తిరుపతి రెడ్డి జిల్లా,మండల నాయకులు పాల్గొన్నారు.

## పాత్రికేయునిపై..సోషల్ మీడియాలో..

# పోస్ట్ పెట్టిందెవరు?



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 18 :** హుజురాబాద్ పట్టణంలో ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన ఓ పాత్రికేయునిపై సోషల్ మీడియాలో గుర్తు తెలియని వ్యక్తి పోస్ట్ పెట్టడం చర్చనీయాంశం అయింది. ఈ విషయమై బాధ్యత పాత్రికేయుడు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు ఫిర్యాదు చేశారు. దురుద్దేశపూర్వకంగా ఇలాంటి పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ పాత్రికేయుడు డిమాండ్ చేశారు. ఇలాంటివి ఉపేక్షిస్తే భవిష్యత్తులో మరింత మంది పత్రికలపై కూడా పెట్టే అవకాశం ఉంటుందని పలువురు ఆవేదన ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ విషయమై పాత్రికేయులు స్థానిక సీఐ కరుణాకర్ దృష్టికి కూడా తీసుకు వెళ్లినట్టు తెలుస్తోంది. పాత్రికేయుల ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వారిపై సైబర్ క్రైమ్ సెక్షన్ల ప్రకారం చర్యలు తీసుకోవాలని పాత్రికేయులు కోరుతున్నారు. గురువారం జరిగిన పాత్రికేయుల అత్యవసర సమావేశంలో ఈ విషయం సుదీర్ఘంగా చర్చకు వచ్చింది. ఈ అంశాన్ని పాత్రికేయులంతా ముక్తకంఠంతో ఖండించారు.